క్లుప్తంగా

కార్యకర్తలకు అండగా ఉంటాం



వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను సత్కరిస్తున్న ముత్తంశెట్టి మహేష్

తగరపువలస: వైఎస్సార్‌సీపీ పట్ల నిబద్ధతతో పని చేస్తూ సైనికుల్లా పార్టీకి అండగా ఉండేవారికి తమ నుంచి తగు సహాయం అందుతుందని పార్టీ భీమిలి ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ అన్నారు. భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీకి చెందిన రఘురామిరెడ్డి, పడాల రమణలకు సోమవారం ఒకటో వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్ సాయంతో ప్రోత్సాహకాలు అందించి సత్కరించారు. వీరిలా పార్టీకి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలు అవసరమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ భీమిలి నాయకులు పాల్గొన్నారు.

డీఎఫ్‌టీ పరిజ్ఞానంపై వర్క్‌షాప్



శాస్త్రవేత్త ఉమేష్ వి.వాగ్‌మరేను సత్కరిస్తున్న గీతం యాజమాన్యం

కొమ్మాది: భౌతిక, రసాయన శాస్త్రాల్లో ఉపయోగించే డెన్సిటీ ఫంక్షనల్ థియరీ (డీఎఫ్‌టీ)పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి శాస్త్రవేత్త ఉమేష్ వి.వాగ్‌మరే ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల అధ్యాపకులకు జీవ, రసాయన, భౌతిక శాస్త్రాల్లో డీఎఫ్‌టీ పరిజ్ఞానాన్ని ఏ విధంగా వినియోగించాలో ఆయన వివరించారు. అనంతరం శాస్త్రవేత్త ఉమేష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గీతం డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, డి.వి.ఆర్.టాటా, ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఆర్డీవో పర్యటన



ఆనందపురంలో అధికారులతో సమావేశమైన ఇన్‌చార్జి ఆర్డీవో హుస్సేన్

తగరపువలస: భీమిలి ఇన్‌చార్జి ఆర్డీవో హుస్సేన్ సోమవారం ఆనందపురం మండలంలో పర్యటించి అధికారులతో సమావేశమయ్యారు. తుపాను కారణంగా గంభీరం రిజర్వాయర్, బాకూరుపాలెంలో తాగునీటి సరఫరా, ఊట చెరువు, బోని పంచాయతీల్లో పర్యటించిన ఆయన అక్కడ తీసుకోవలసిన చర్యల గురించి వివిధ విభాగాల అధికారులకు సూచనలిచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంపీ భరత్



మొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీ భరత్

భీమునిపట్నం: భీమిలిలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్ పాల్గొన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్‌తో కలిసి భీమిలి బీచ్‌లోని చెత్తను సేకరించారు. జోనల్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్



6వ వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

- మహానేత వర్ధంతిలో వైఎస్సార్‌సీపీ నేతలు
- వాడవాడలా రాజన్నకు ఘన నివాళి

పేదల గుండెల్లో చిరస్మరణీయుడు.. బడుగు, బలహీన వర్గాల ఆపద్బాంధవుడు.. సంక్షేమ సారధి–అభివృద్ధి వారధి, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం భీమిలి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. వార్డుల్లో కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, ప్రజలు వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద మనసారా నివాళులర్పించారు.



టి.నగరపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భీమిలి మండల నాయకులు



రెండో వార్డు బైపాస్ రోడ్డు కూడలిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



తగరపువలస అంబేడ్కర్ కూడలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద పట్టణ నాయకుల నివాళి

తగరపువలస: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ సారథిగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని వైఎస్సార్‌సీపీ భీమిలి మండల అధ్యక్షుడు గాడు శ్రీను అన్నారు. భీమిలి మండలం టి.నగరపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి సీనియర్ నాయకులు దాట్ల పెదబాబు, ఎలమంచిలి సూర్యనారాయణ, భీమిలి వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు తదితరులు నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మజ్జి సూరినాయుడు, లచ్చుబుగత జగదీశ్వరరావు, సమ్మిడి శ్రీనివాసరావు, మద్దిల వెంకటరమణ, పొట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, శిరిగుడి ఈశ్వరరావు, ఇద్దిపిల్లి నరసింగరావు, కొయ్య రమేష్, రవ్వ ఈశ్వరరావు, తుపాకుల అప్పలరాజు, దుంపల ప్రభాకర్, ఉండబట్ల చిన్నారావు, రాజగిరి రామచంద్రరావు, బాయిన మంగరాజు, తమ్మిన నరేంద్ర, కరుభుక్త శ్రీను, వాండ్రాసి సతీష్‌కుమార్, తమ్మిన సీతారామ్, పొట్నూరు రాజు, కోరాడ అప్పలరాజు, పల్ల అప్పారావు, తుపాకుల సురేష్, పొట్నూరు అచ్యుతరావు, మద్దిల శివ కుమార్, కొంకి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

- భీమిలి జోన్ ఒకటో వార్డు తగరపువలస అంబేడ్కర్ కూడలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జీవీ రమణ, అక్కరమాని చినబాబు, చింతగుంట శివ, వెంపాడ వెంకటరమణ, అక్కరమాని గంగాధర్, కుంచా శివరామకృష్ణ, తమ్మిన నరసింగరావు, గిడుతూరి మురళి, తమ్మిన శంకర్, బంక శ్రీను, పిల్లా త్రినాథ్, విజయసారధి, జగుపల్లి విజయ్, గిడుతూరి వెంకటరావు, నీలాపు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- రెండో వార్డు బైపాస్ రోడ్డులో ఇన్‌చార్జి శిల్లా సరళా రాణి, కరుణాకరరెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. చిల్ల సూర్యనారాయణరెడ్డి, చిల్ల బాబయ్యరెడ్డి, నీలాతి రాము, మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, వంశీరెడ్డి, నీలాతి రాము, పీతల వెంకట అప్పారావు, చేట్ల నరసింగ్‌రెడ్డి, శీరపు నరసింహారెడ్డి, చేట్ల ఎర్రయ్య, చిల్ల గణేష్‌రెడ్డి, ఉప్పాడ నాని, చిల్ల ప్రమీల, ఊడికల శ్రీరామమూర్తి, నీలాపు శ్రీనివాసరెడ్డి, చేట్ల అప్పలసూరమ్మ తదితరులు పాల్గొన్నారు.
- చిల్లపేటలో జరిగిన కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షుడు బింగి హరికిరణ్‌రెడ్డి, చిల్ల బాబయ్యరెడ్డి, జీరు వేణుగోపాలరెడ్డి, సరగడ శివాంజనేయరెడ్డి, మునకాల ఆదినారాయణరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, చిల్ల గోపాల్‌రెడ్డి, సూరినరసయ్యరెడ్డి, రామకృష్ణ, జీరు అబ్బిరెడ్డి, రామురెడ్డి, ప్రసాదరెడ్డి, ఉప్పాడ ప్రసాద్, శీరపు హేమంత్, ఎర్రయ్యరెడ్డి పాల్గొన్నారు.
- జీరుపేటలోని పార్టీ జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు.

మరపురాని మహానేత వైఎస్

ఆనందపురం కూడలిలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. భీమిలి ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు, బోని అప్పలనాయుడు, సర్పంచ్, ఎంపీటీసీలు గంద్రెడ్డి శ్రీనివాసరావు, చందక సూరిబాబు, కోరాడ వెంకట రమణరావు, గుసిడి వెంకటరమణ, షిణగం దామోదరరావు, పడాల రాము, కాళ్ల గౌరి, లెంక రాంబాబు, కోరాడ రాంబాబు, కోన శ్రీను, రౌతు వెంకటరావు, తామురోతు సత్యం తదితరులు పాల్గొన్నారు.

- నీళ్ల కుండీల జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరమణారావు ఆధ్వర్యంలో లెంక రాంబాబు, పల్ల రమణ, పాండ్రంగి శ్రీను, గొంతిన స్వామినాయుడు, కోరాడ ముసలినాయుడు, షిణగం అప్పలరాజు, కోరాడ పాపునాయుడు, గొలజాన రవికుమార్, షిణగం రాంబాబు, రవి, తీడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.
- వెల్లంకి పంచాయితీలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ కె.చంద్రమౌళి, పిన్నింటి వెంకటరమణ, పడాల రాము, తోణంగి అప్పారావు రెడ్డి, ముత్యాలరెడ్డి, శ్రీను, చెన్నా సత్యం, నమ్మి రమేష్, కొర్ర సూరిబాబు, గుడ్ల గణేష్, సాడి శ్రీను, కుర్రాయి శ్రీనివాసరావు, భావన రమణ, గొలగాని శ్రీను, దేవరాజ్, పెసల శశి, మండే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలో..

భీమునిపట్నం: మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి మూడవ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా పాత బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి, తర్వాత ముత్తంశెట్టి క్యాంపు కార్యాయంలో మహానేత చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిడిగట్టు వద్ద వృద్ధాశ్రమం, తాళ్లవలస వద్దనున్న అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. వాసుపల్లి కొండబాబు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, కదిరి ఎల్లాజీ, కోండ్రు రామసూరప్పడు, రంభుక్త ప్రభాకర్‌నాయుడు, బాకి రమణారెడ్డి, పాసి స్వర్ణలత, మైలిపల్లి లక్ష్మణరావు, చెల్లూరి గౌరినాయుడు, అనపర్తి సూర్యప్రకాశ్, బోని సంజీవరావు, పీతల శంకరావు, గేదెల సత్యనారాయణ, అసలాం ఖాన్, బర్రిరాజు, వాసుపల్లి ఎల్లాజీ పాల్గొన్నారు.



ఆనందపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముత్తంశెట్టి మహేష్ తదితరులు



పద్మనాభం జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ముత్తంశెట్టి మహేష్



చిల్లపేటలో మహానేతకు నివాళి

పేదల పెన్నిధి వైఎస్సార్

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన వైఎస్సార్ వర్ధంతిలో పార్టీ భీమునిపట్నం నియోజకవర్గం ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్ పాల్గొని రాజశేఖర్‌రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ కంటుబోతు రాంబాబు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, నాయకులు సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు, చందక శ్రీను, కోండ్రోతు శ్రీనివాసరావు, తాలాడ పద్మనాభం, పిన్నింటి సూర్యనారాయణ, మరగడ అప్పారావు, సీర సూరప్పడు, సుంకర నారాయణరావు, గాడు అప్పలరాజు, తోనంగి అప్పలనాయుడు, మాదిరెడ్డి భాస్కరరావు, కరిమిరెడ్డి రవి, కర్రి శ్రీను పాల్గొన్నారు.

మధురవాడలో..

మధురవాడ : మధురవాడ పీహెచ్‌సీ వద్ద ఏపీ నగరాలు కార్పొరేషన్ మాజీ చైర్మన్, వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేదలు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల నాయకులు బంగారు ప్రకాశ్, బెల్లాపు పాపారావు, పోతిన శేషుబాబు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద..

చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. పోతిన పైడిరాజు, పిల్లా వెంకటరమణ, పిల్లా చంద్రశేఖర్, పిల్లా అప్పన్న, నాగోతి తాతారావు, జగ్గుపిల్లి అప్పారావు, పిల్లా పోతరాజు, బొల్లు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పీఎం పాలెంలో..

పీఎం పాలెం : జీవీఎంసీ 6వ వార్డులో పార్టీ నాయకులు సోమవారం మహా నేత వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, అధ్యక్షురాలు కె. వరలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకుడు గాదె రోశిరెడ్డి, పోతిన ప్రసాద్, ఎల్లాజీ, ప్రభాకర్, పోతిన సూరిబాబు, నరసింహారావు, గాయత్రీనగర్ అప్పారావు పాల్గొన్నారు.



చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద మహానేతకు నివాళులర్పిస్తున్న నాయకులు



మధురవాడ పీహెచ్‌సీ వద్ద పండ్లు అందిస్తున్న పోతిన శ్రీనివాసరావు

పలు వార్డుల్లో..

కొమ్మాది : జీవీఎంసీ 4వ వార్డు మంగమారిపేట సామాజిక భవనం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి మాజీ సర్పంచ్ ఎరుసు అప్పలకొండరెడ్డి, మేరుగు చిన్నారావు, అచ్చారావు, సాడిరమణ, దేవాడ నాయుడు, వరహాలు, ఈశ్వర్‌రెడ్డి, సన్యాశిరావు, రాములప్పడు, విష్ణు, ఎర్నిబాబు, గరికిన ఢిల్లీ, మహిళలు నివాళులు అర్పించారు.

- జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ జంక్షన్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, నాయకులు ఉప్పులూరి గోపి, అల్లాడ ఉమామహేశ్వరరావు, నొడగల రాంబాబు, దాసు, మాదు చంటి, రమణమూర్తి, అప్పలస్వామి, పవన్, చిల్లా శ్రీనివాసరెడ్డి, చెన్నా ఎల్లయ్య తదితరులు నివాళులు అర్పించారు.
- జీవీఎంసీ 5వ వార్డు కొమ్మాది జంక్షన్ వద్ద మహానేత విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, పోతిన సురేష్ కుమార్, బగాది లక్ష్మణరావు, ముచ్చు రామారావు, ముగడ వెంకటరమణ, పోతిన శేషు బాబు నివాళులు అర్పించారు.



భీమిలి పాతబస్టాండ్ వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తాళ్లవలసలో అనాథ పిల్లలకు అన్నదానం చేస్తున్న నాయకులు



నీళ్లకుండీలు కూడలిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, మహిళలు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న 8వ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, నాయకులు

నగరంలో 80 పునరావాస కేంద్రాలు



మధురవాడ కొండవాలు ప్రాంతంలో ప్రమాదకర స్థితిలో ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న కమిషనర్



వికలాంగుల కాలనీలో జారిపడిన కొండచరియలను పరిశీలిస్తున్న కమిషనర్ సంపత్‌కుమార్

- జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్
- మధురవాడలో కొండవాలు ప్రాంతాల పరిశీలన

మధురవాడ: నగరంలో 10,620 మంది కోసం 80 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ చెప్పారు. 29 వార్డుల్లో పలు కొండవాలు ప్రాంతాలు గుర్తించినట్టు పేర్కొన్నారు. సోమవారం ఉదయం జోన్–2 పరిధిలోని 5వ వార్డు వికలాంగుల కాలనీ, స్వయం కృషినగర్‌ల్లోని కొండవాలు ప్రాంతాల్లో జారిపడిన కొండచరియలు, ప్రమాదంలో ఉన్న రక్షణ గోడలు, దెబ్బతిన్న ఇళ్లను ఆయన పరిశీలించారు. కొండవాలు ప్రాంతాల్లో ఉన్న వారు ఆందోళనకు గురి కావద్దని, రక్షణ గోడలు పటిష్ట పరచడానికి జీవీఎంసీ చర్యలు చేపడుతుందని భరోసా ఇచ్చారు. స్వయంకృషినగర్ తాగునీటి సమస్య ఉందని చెప్పగా తాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా పైపులైన్‌లు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ప్రసాద్‌ను ఆదేశించారు. రక్షణ గోడలు పునర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎస్ఈ శాంసన్‌రాజును ఆదేశించారు. కొండ చరియలు విరిగి పడిన ప్రాంతాల్లో ప్రజలకు ధైర్యం చెప్పాలని జోనల్ కమిషనర్ శైలజావల్లిని ఆదేశించారు. 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, ఈఈ శాంతిరాజు, ఏఎంహెచ్‌వో కిషోర్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

వరద బాధితులకు దివీస్ ఆపన్నహస్తం

తగరపువలస: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విజయవాడలోని లోతట్టు ప్రాంతాల్లో బాధితులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం అందించేందుకు భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబరేటరీ ముందుకొచ్చింది. సోమవారం నుంచి ఐదు రోజుల పాటు 1.70 లక్షల మందికి హరేకృష్ణ చారిటబుల్ ఫౌండేషన్, ఏపీ అక్షయపాత్రల సాయంతో ఆహారం అందించేందుకు రూ.2.50 కోట్లు ఖర్చు చేయనున్నట్టు దివీస్ ఎండీ డాక్టర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

నేవీ సహకారంతో ఏరియల్ సీడింగ్

భీమునిపట్నం: మిషన్ గ్రీన్ భీమిలి ఆధ్వర్యంలో తయారు చేసిన విత్తన బంతులను నేవీ సహకారంతో సోమవారం ఏరియల్ సీడింగ్ నిర్వహించారు. భీమిలి సమీపంలోని కీతిన్‌పేట వద్దనున్న సన్‌సూకల్, విద్యాసాగర్ స్కూల్ విద్యార్థులు సుమారు కోటి విత్తనాలతో కూడిన 80 వేల విత్తన బంతులను తయారు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ఏక్ పేడ్ మా కే నామ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వేప, రావి, మర్రి, సీతాఫలం, దానిమ్మ, జామ మొదలైన వృక్షాలకు సంబంధించిన విత్తనాలు ఉన్నాయి. ఈ విత్తనాల బంతులను బీచ్‌రోడ్డులోని ఐఎన్ఎస్ కళింగకు చెందిన నావికాదళ ఉద్యోగులు హెలికాప్టర్ ద్వారా సొమ్మగిరి కొండవాలు ప్రాంతాల్లో వెదజల్లారు. మిషన్ గ్రీన్ భీమిలి సభ్యులు గుల్లల వెంకటేష్, ముమ్మిడిశెట్టి ఆదిత్య, మునునూరి శ్రీనివాస్, కాళ్ల సన్నీ, పప్పు భరద్వాజ్, వారణాసి శివ, అల్లబోయిన భరత్ పాల్గొన్నారు.



విత్తన బంతులతో బయలుదేరుతున్న నేవీ సిబ్బంది

178 మందిపై ట్రాఫిక్ కేసులు

పీఎం పాలెం: జాతీయ రహదారిపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 178 మందిపై కేసులు నమోదు చేశామని పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆర్ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.40,800 అపరాధ రుసుం వసూలు చేశామన్నారు. విత్‌అవుట్ హెల్మెట్ కేసులు 128, రాంగ్ పార్కింగ్ చేసిన 20 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి కేసులు కూడా ఉన్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారు రూ.1,000, ఆపైన జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఆర్ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.